

Ananth & Ananth Series
సూర్యదేవర
రామ్ మోహన రావు
ఋగ్వేద-1

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి
100వ నవలకు చేరువవుతున్న మీ అభిమానరచయిత
**The Number One Best Selling Author**


# సూర్యదేవర
# రామ్మోహనరావు


# ఋగ్వేద

## (మొదటి భాగము)


మధుప్రియ పబ్లికేషన్స్
మాచవరం • విజయవాడ - 520 004

# RUGVEDA - 1st Part

(Serialised in 'Swathi' weekly)

By
**SURYADEVARA RAM MOHANA RAO**
Sri Venkata Anantha Sai Nilayam
Flat No.63, Road No.71
Navanirman Colony, Jubilee Hills
Hyderabad - 500 096
E-mail : suryadevaranovelist@gmail.com
www.suryadevararammohanrao.com
www.suryadevaranovelist.com.

Published by:
**MADHU PRIYA PUBLICATIONS**
Machavaram, Vijayawada - 520 004
Phone : 94411 94605

Frist Edition : **2015**

Price :
**Rs.90-00**

Cover Design :
**DURGA RAO**

Printers :
**SRI CHAITANYA OFFSET PRINTERS**
Vijayawada-2.

# బుగ్వేద

ఛెళ్లున ముఖాన్ని తాకిందో గాలితెర...

ఈదురుగాలితో కూడిన వానజల్లు దెబ్బకు దిమ్మెర బోయాడా సైనికుడు. భయం భయంగా ఆకాశం వంక చూసాడు. ఉరుములు, మెరుపులతో బీభత్సంగా ఉంది ఆకాశం. ప్రళయకాలాన్ని తలపిస్తోంది వాతావరణం.

మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భద్రగిరి రాజ్యం భయం గుప్పిట్లో చిక్కుకుంది. భద్రగిరిపురం చలికి గజగజ వణుకుతోంది. రాజధాని ప్రజలు ఇంత అకాల వర్షాన్ని ఎన్నడూ చూడలేదు. మండువేసవిలో మహా ప్రళయాన్ని తలపించే ప్రకృతి బీభత్సం.

భద్రగిరి ప్రజలు ఏటా వేసవికాలంలో వచ్చే వసంతోత్సవాన్ని ఆనందోత్సా హాలతో అతి వైభవంగా జరుపుకుంటారు కాని ఈ ఏడాది అకాల వర్షం ఆనందానికి బదులు వారిని అంతులేని భయాందోళనలకు గురిచేసి పండుగ ఉత్సాహాన్ని తుడిచేసింది.

ఏం జరగనుంది...?

ఈవేళ రాత్రి ఎలా గడుస్తుంది...?

భద్రగిరి ప్రజల ముందున్న ప్రధాన సమస్యయిదే.....

అది పున్నమి రోజయినా ఆకాశం కారు మబ్బులతో నిండి అమాసరేయిని తలపిస్తోంది. రెండో ఝాము ఆరంభాన్ని సూచిస్తూ కోట బురుజుపై మోగిన నగారా శబ్దం హెూరు గాలిలో కలిసిపోయింది. ఆరుబయట ఆముదం దివిటీలు ఆరిపోవడంతో చిమ్మచీకట్లోనే వానకు తడుస్తూ చలికి వణుకుతూ కాపలా సైనికులు తమ విధులు నిర్వర్తిస్తున్నారు. అంత విపరీత పరిస్థితిలో కూడా విధి నిర్వహణకు కాపలా సైనికులు ఎక్కడా వెనుకంజ వేయటం లేదు.

కోటను చుట్టి భద్రగిరి గుట్ట మీద ఎత్తయిన కోటగోడ, దాన్ని ఆనుకొని లోతయిన కందకం ఉన్నాయి. గోడ మీద ఒక రథం పరుగెత్తగల వెడల్పు గలిగి, పొడవునా అటు యిటూ ఛాతీ ఎత్తున దిమ్మలు లేపి ఉండగా, ప్రతిమూడు వందల ధనువుల దూరంలో ఒక ఎనిమిది స్థంభాల బురుజు కట్టబడి వుంటుంది. అది సైనికులకు విశ్రాంతికి ఆశ్రమం ఇస్తుంది.

దక్షిణ భాగంలోని గోడవెంట తిరుగుతున్న సైనికుల్లో ఒకడు ముందుగా ఈదురుగాలి దెబ్బకు దిమ్మరపోవటం జరిగింది. అక్కడి నుండి చూస్తే నగర దక్షిణ భాగంతో బాటు అవతల పశ్చిమ నుండి తూర్పుగా ప్రవహించే మహానది స్పష్టంగా కనిపిస్తోంది.

ఎగువన కురుస్తున్న వర్షాలకు మహానది ఉగ్రరూపం దాల్చి ఏ క్షణంలో నగరం మీదకు విరుచుకుపడుతుందోనని నగర ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. నదికి అవతల ఏం జరుగుతోందో ప్రజలు ఏం బాధలు పడుతున్నారో తెలీదు. ఈ అకాల వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తుండటంతో రాజధాని నగరానికి ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి.

ఒక చేతిలో బల్లెం, నడుంకి ఒర నుంచి వేలాడుతున్న ఖడ్గం, శిరస్త్రాణంతో ఆ గాలివానలో తడుస్తూనే బురుజువైపు అడుగులేస్తున్న సైనికుడు మరోసారి ఆగిపోయాడు. ఆకాశం వంక బిత్తరపోయి చూసాడు.

దక్షిణ దిక్కున నదికావల ఛటేల్‌న మెరిసిందో పెద్ద మెరుపు. ఆకాశం బీటలు తీస్తోందా అన్నట్టు పెద్ద మెరుపు తీగె ఒకటి శాఖోపశాఖలుగా ప్రత్యక్షమై

కళ్లను మిరుమిట్లు గొలిపింది. దూరంగా ఎక్కడో పిడుగు పడింది. గుండెల్ని జలదరింపజేసేలా దిక్కుల వెంట మారుమోగింది పిడుగు శబ్ధం.

అదే సమయంలో దిగువన అవతల మహాశాలి వృక్షం ఒకటి గాలి వేగానికి ఫెళఫెలమంటూ కూకటి వేళ్లతో సహా లేచి పక్కకు ఒరిగిపోయింది. ఆ గాలి ఇటు వీచి వుంటే తనను దిగువ కందకంలో పడేసి ఉండేది. కందకంలోని మొసళ్లకు తాను ఆహారమె ఉండేవాడు. ఆ విషయం తలుచుకుంటేనే ఒళ్లు జలదరించి కాళ్ళు చేతులు చచ్చుబడినట్టయి పోయిందా కాపలా సైనికుడికి, అంతే...

శక్తినంతా కూడ దీసుకొని పరుగులాంటి నడకతో వడివడిగా కోటగోడ బురుజు కిందకు చేరుకున్నాడు. అప్పటికే రెండో సైనికుడు వచ్చి బురుజులోన నీడలా నిలబడున్నాడు.

'ఏమిరా తిమ్మా'..! భయపడినావా...? పారివత్తుండావే..?' అనడిగాడు నవ్వుతూ, అప్పుడే లోనకొచ్చిన మొదటి వాడ్ని చూసి.

'అవును ధంకన్నా...! నిజంగానే భయపడుతుండాను, ప్రళయకాలం దాపురించింది... లోకం అంతం కానుందా..! ఆ పిడుగులేంది?, ఈ గాలి వానేంది...?, మహానది కింత ఉగ్రరూపం ఎన్నడూ చూడనేలేదు. ఉదయాన్ని చూడగలమాని సందేహంగా వుంది.' అన్నాడు ముఖం తడుముకొంటూ మొదటి కావలి భటుడు తిమ్మన్న.

గాలిహోరులో మాటలు సరిగా విన్పించటం లేదు, ఈదురుగాలి ఈలలు వేస్తోంది. చుట్టుపక్కల తాళ వృక్షాలు... నారికేళ వృక్షాలు... మహావృక్షాలు సైతం గాలికి గజగజలాడుతూ వూగిపోతున్నాయి. వానజల్లు సూదులతో పొడుస్తున్నట్టు తాకుతోంది. తిమ్మన్న మాటలు విని తలపంకించాడు ధంకన్న.

'నాకు అలానే అనిపిస్తోందిరా. మా తాత మాటలు గుర్తొస్తున్నాయి.' అన్నాడు అతను.

'మీ తాతా..!' ఆశ్చర్యపడుతూ అడిగాడు మల్లన్న.

'అవును మా తాతే'

'ఆయనిప్పుడున్నాడా..?'

'లేదులే... పోయి సానాకాలమైనాది...!'

'మీ తాత ఏం చెప్పేవాడేమిటి...?'

'చెప్తాగాని లోనకురాయింకా.. ఈ మూలన కాసింత ఒదిగి కూసుంటే చలిగాలి రాదు. ఓ చుట్ట దమ్ము కొడుతూ మాటాడుకుందాం. ఈలోన మిగిలిన యిద్దరూ కూడా వచ్చేత్తారు..'

ఇద్దరూ బురుజులోని గోడ ఓరగా ఓ పక్కన ఒదిగి కూచుని అతికష్టం మీద చెరో చుట్ట ముట్టించుకున్నారు.

'చెప్పరా ఢంకన్నా.. మీ తాత ఏమనేవాడేంది..?'

కాస్త తేరుకున్నాక అడిగాడు తిమ్మన్న....

'ఏం లేదురా... ఏదన్నా ఓ దారుణంగాని గొప్ప అధర్మంగాని జరుగబోతున్నప్పుడు సూచనగా ఇలాంటి ఉపద్రవాలు సంభవిస్తాయట.' అన్నాడు ఢంకన్న. తిమ్మన్నకి అర్థం కాలేదు.

'కాస్త అర్థమయ్యేలా చెప్పరా... దారుణాలేంది, అధర్మమేంది...?

ఈ గాలి వానకీ దానికి సంబంధం ఏంది?'

'సంబంధం ఉందిరా... చూడు మనకి ప్రత్యక్ష దైవాలు పంచభూతాలే గదా..?'

'అవును. అయితే...?'

'ఈ పంచభూతాలయిదూ ధర్మదేవతకి లోబడి పనిజేత్తాయట. దేశంలో అరాచకం ప్రబలి ధర్మం తప్పినప్పుడు ఇంకా ఏవన్నా గొప్పవాళ్లు అన్యాయంగా చావబోతున్నప్పుడు అందుకు సూచనగా బాధపడుతూ ఆ తల్లి ధర్మదేవత కన్నీరు మున్నీరుగా విలపిస్తుందట, ఆ తల్లి శోకం చూసి పంచభూతాలు ఆగ్రహించి ఇలా లోకం మీద దాడిజేస్తాయట. మా తాత నమ్మకంగా చెప్పేవాడు తెలుసా..?'

'అట్టనా... కాని మన రాజ్యంలో అధర్మం ఎక్కడుందిరా..? మన ప్రభువు భద్రసేన మహారాజు గారు ధర్మప్రభువు గదా... దేశంలో ధర్మం నిండుగా వుంది... అబ్బే... మీ తాత చెప్పింది వట్టిమాట.' అంటూ ఢంకన్న మాటల్ని తేలిగ్గా కొట్టిపారేసాడు తిమ్మన్న.

ఇంతలో మిగిలిన కావలి భటులిద్దరూ కూడా బురుజులోకి తిరిగి రావటంతో వారి సంభాషణ ఆగిపోయింది. అయితే వాళ్లిద్దరే కాదు ప్రజలందరిలోనూ ఏదో విపరీతం జరగబోతోందనే భయం వారిని నిద్రకు దూరం చేసింది. ఓ పక్క బయట పరిస్థితి యిలా ఉండగా, లోన కోటలో నిశ్శబ్ధం రాజ్యం చేస్తోంది.

కావలి భటులు పారాహుషార్ కేకలు కర్ణాకర్ణిగా గాలివాటున వినవస్తున్నాయి. అంతకు మించి ఏ శబ్దం లేదు. గాలి హోరు చెవుల్ని దిబ్బళ్లు వేయిస్తోంది. వాన కొంచెం కూడా తగ్గే సూచనలు కన్పించటం లేదు. అలాగని కోటలో ఎవరూ లేరా అంటే అంతా వున్నారు.

రాచనగరు, అంతఃపుర మందిరాలు అంతటా ఎవరి మందిరాలకు వారు పరిమితమై వున్నారు. చలికి ముణగదీసుకొని దుప్పట్లలో వెచ్చగా అనేకమంది నిద్రపోతున్నారు.

రాత్రి రెండో యామం జరుగుతోంది.

అంతఃపురాల రక్షణ దళానికి చెందిన భటులు అంతటి గాలివానలో కూడా విచ్చుకత్తులతో అప్రమత్తంగా బయట కాపలా తిరుగుతున్నారు.

అది కోట నైరుతి భాగంలోని ఒక అంతఃపుర మందిరం, విశాలమైన ముందు భాగంలోని వృత్తాకార సమావేశమందిరాన్ని ఆనుకొని అంతఃపురశయనాగారం వుంది. చుట్టూ అందమైన చలవరాతి స్థంభాలు అనేకం కనువిందు చేస్తున్నాయి. చుట్టూ గవాక్షాల వెంట గాలివాన లోనకు రాకుండా గవాక్షాలకు దళసరి అందమైన పరదాలు బిగించి కట్టబడ్డాయి. అయినా గాలివానకు కొన్ని దివిటీలు ఆరిపోయాయి. గాజుబుడ్లలో ఆముదం దీపాలు మినుకుమినుకుమంటున్నాయి. ఆ సమయంలో...

చుట్టూ పట్టు పరదాల మధ్యన ఏకాంతంగా కూచున్నారు పదిమంది యువతులు. అందరు ఎందుకో దిగాలుగా ఉన్నారు. అందమైన ఆ అంతఃపుర యువతులకొచ్చిన కష్టం ఏమిటి తెలీదు కాని వారిని బాధిస్తున్న విషయం అటు పిడుగులు గాని ఇటు గాలివాన గాని కాదన్నది స్పష్టం. అందరి చూపులూ ఒక యువతి మీద వున్నాయి. చుక్కల్లో చంద్రుడిలా వెలిగిపోతున్న ఆ యువతి మాత్రం నేలచూపులు చూస్తోంది.

వారి మధ్య నుంచిన గాజుబుడ్డిలోని ఆముదం దీపం కొడిగట్టనున్నట్లు గ్రహించి అందులోకి ఆముదం వంపిందో యువతి.

అంతా అభిమానంగా చూస్తున్న ఆ చక్కని యువతి ఏమన్నా మాట్లాడుతుందని ఆ యువతులంతా ఎదురుచూస్తున్నారు. కాని ఆమె మాత్రం ఏమిపట్టనట్లు నైరాశ్యంగా నేలచూపులు చూస్తోంది. ఇక ఆ నిశ్శబ్ధాన్ని భరించలేక పక్కనున్న యువతి ఆమె చేయి అందుకొని డగ్గుత్తికతో 'తప్పదా...?' అనడిగింది.

చిన్నగా ముఖం ఎత్తి ఓరగా అందర్నీ చూసి ఒకింత నిర్లప్తంగా నవ్వింది. 'తప్పదు... విధిరాతను తప్పించుకోలేం. ప్రభువుల ఆనతి ననుసరించి నడుచుకొనక తప్పదు, చూద్దాం కాసేపట్లో సందేశం వస్తుంది గదా.' అంది.

'సందేశం రాగానే బయలుదేరాలా..?' బేలగా అడిగింది మరో యువతి.... 'అవును బయలుదేరాల్సిందే.' 'ఎందుకీ కఠోర శిక్ష..? ఏం నేరం చేసారని...?'

'తెలీదు. ఇది శిక్షో అనుగ్రహమో ఎవరికి తెలుసు...? మనం సిద్ధంగా ఉన్నాం అంతే... తదుపరి ఏం చేయాలో మీకు తెలుసు...'

తదుపరి ఏం చేయాలో ఆ యువతులందరికీ తెలుసు కాని ఇంత కఠోర నిర్ణయానికి బదులు ప్రభువుకి ప్రత్యామ్నాయం లేదా అన్నదే ప్రశ్న. ఆ ప్రశ్నకు ఎవరివద్దా సమాధానం లేదు. బయట చూస్తే ప్రళయ కాలాన్ని తలపిస్తోంది వాతావరణం. తిరిగి అందరి మధ్య మౌనం చోటు చేసుకుంది. ఎవరి ఆలోచనల్లో వారు మునిగిపోయారు.

సరిగ్గా ఇదే సమయంలో రెక్కలు టపటపా కొట్టుకుంటూ ఒక తెల్లని పావురం పరదాల్లోకి చొరబడింది. అది సరాసరి వెళ్లి అతివల మధ్యనున్న అందాలరాశి భుజం మీద వాలింది. దాని కాలికి ఒక లేఖ కట్టబడుంది.

తన భుజం మీద పావురాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రేమగా ముద్దాడిందామె. పావురం కాలికి కట్టబడున్న లేఖను విప్పింది. పలుచని బెత్తెడు పట్టుగుడ్డపైన నల్లని అక్షరాలు, నాలుగే నాలుగు మాటలు...

తను చదివిన పిమ్మట లేఖను మిగిలిన యువతులకు అందించిందామె. అంతా ఆత్రంగా ఆ లేఖను చదివి విభ్రాంతి చెందారు. ఖిన్న వదనాలతో కళ్లలో నీరు చిప్పిలుతుండగా ఆమె వంక చూసారు. ఆమె మాత్రం పేలవంగా నవ్వుతూ అందర్నీ చూసి....

'చదివారుగా.. ప్రభువుల వారి ఆనతి అయింది. ఇక నేను బయలుదేరు సమయమాసన్నమైంది.' లేచి నిలబడింది. ఆమెను అనుసరించి అంతా లేచారు.

బిరబిరా ప్రక్కనున్న తన శయన మందిరంలోకి నడిచిందామె. క్షణాల్లో తన అంతఃపుర దుస్తులు ఆభూషనాలను తీసేసింది. సాదా దుస్తులు ధరించింది. అలాంటివే మరికొన్ని దుస్తుల్ని ఒక తోలు సంచిలో వేసుకుంది. ఒక యువతి ఆ తోలు సంచితోబాటు ఒరలో కూడిన ఖడ్గాన్ని అందుకుంది.

'నేను వెళ్లగానే ఇక్కడ మీరు చేయాల్సిన పనులేమిటో గుర్తుందిగా..?' అందర్నీ చూస్తూ ప్రశ్నించింది.

'అది వేరే చెప్పాలా తల్లీ... అంతా గుర్తుంది. అలాగే చేసి కడుజాగరూకత వుంటాం.' అంటూ బదులిచ్చిందో యువతి.

'మంచిది. నా వెంట చారులత, చిత్రాంగి యిద్దరూ వస్తున్నారు. వాళ్లు తిరిగి వచ్చులోన మీ ఏర్పాట్లలో మీరుండండి.' అంటూ హెచ్చరించిదామె.

దుఃఖాన్ని దిగమింగుతూ యువతలంతా వీడ్కోలు పలుకుతుండగా చారులత, చిత్రాంగి ఇరువురుతో కలిసి ఆ యువతి హుందాగా వెనకపక్క మరో చిన్న మందిరంలో ప్రవేశించి తలుపు మూసారు.

చారులత అనే యువతి తోలు సంచిని, ఖడ్గాన్ని తెస్తుండగా చిత్రాంగి అనే రెండో యువతి ఒక దివిటీని చేత పుచ్చుకొని అనుసరించింది. ఆ మందిరంలో ఒకచోట మీటనొక్కగానే గోడ రెండుగా చీలిపోయి దిగువకు మెట్లు కన్పించాయి. కాగడా పుచ్చుకుని చిత్రాంగి ముందు నడవగా ఆ యువతితో బాటు చారులత అనుసరించింది. మెట్ల మీద అడుగుపెట్టగానే రహస్య మార్గం యధావిధిగా మూసుకుపోయింది.

ఆ మెట్లదారి యువతులు ముగ్గుర్నీ ఒక సొరంగ మార్గంలోకి చేర్చింది. ముందు నడుస్తున్న చిత్రాంగి అక్కడ సొరంగం గోడకు గుచ్చివున్న ఒక దివిటీని వెలిగించి ముందుకు నడిచింది. అలా అక్కడక్కడా గోడకు తగిలించి వున్న అన్ని దివిటీల్లో ఆముదం వేసి వెలిగిస్తూ నిర్భయంగా ముందుకు సాగుతున్నారు ముగ్గురూ. ఇప్పుడా సొరంగంలోకి బయటి వాతావరణంలోని చలిగాలి గాని, వానగాలి బాధించటం లేదు. ఎప్పుడో ఒకసారి పిడుగుల శబ్దం మాత్రం కర్ణాకర్ణిగా విన్పిస్తోంది.

ఆ సొరంగమార్గం పోనుపోను దిగువకు ఇంకా దిగువకు ఏటవాలుగా పోతోంది. భద్రగిరి కొండపైన నిర్మించిన కోట. లోపలి నుంచి సొరంగ మార్గం నగరం దిగువకు చేరటానికి ఏటవాలుగా నిర్మించబడింది. ఆ సొరంగ మార్గంలోని కోట లోపలి నుంచి వస్తున్న మరికొన్ని సొరంగ మార్గాలూ కలుస్తున్నాయి. అవన్నీ దాటుకొంటూ చాలాసేపు నడవగానే యువతులు ముగ్గురూ ఒక అయిదు సొరంగ మార్గాల కూడలి వద్దకు చేరుకున్నారు. ఆ ప్రదేశం భద్రగిరి కొండ బయట నగరం దిగువన వుంది. అక్కడి నుండి సొరంగదారులు సమంగా వున్నాయి.

ఆ యువతులు కూడలి ప్రదేశాన్ని చేరుకునే సరికే అక్కడ నాలుగు వైపులా నాలుగు దివిటీలు దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఆ ప్రాంతాన్ని పట్టపగలుగా మార్చేసాయి.

పాలనురుగులాంటి తెల్లటి ధవళాశ్యం ఒకటి కదం దొక్కుతూ అక్కడ నిలబడివుంది. అశ్వం తెల్లగా వున్నా దాని తోక మాత్రం ఎరుపురంగు కలిగి ఉండటం విశేషం. అశ్వానికి కళ్లాలు బిగించి, జీనువేసి సిద్ధంగా వుంది. జీనుకు అటుఇటు రెండు తోలు సంచులు వేలాడుతున్నాయి. అశ్వం కళ్లాలు పట్టుకొని ఒక నడివయసు వ్యక్తి అక్కడ నిలబడున్నాడు. అతను అశ్వశాల సంరక్షకుడు, ప్రభువులకు ఎంతో నమ్మకమైనవాడు.

యువతులు ముగ్గురూ తనను సమీపించగానే అతను ఆ యువతికి ఎంతో వినయంగా వంగి అభివాదం చేసాడు. అశ్వం తన యజమానిని గుర్తించినట్టుగా ముందుకాళ్లు లేపి బిగ్గరగా సకిలించింది. అశ్వం ముఖం నిమిరి ముద్దాడింది సుందరాంగి. 'ప్రభువుల నుంచి సందేశం ఏమన్నా వున్నాదా..?' అశ్వం కళ్లాలు అందుకొంటూ అడిగింది.

'ఉంది తల్లీ.. తమ సందేశం అందువరకు రాజధానిలో అడుగుపెట్టవద్దని, అజ్ఞాతంగా కొంతకాలం సంచరించాలని ప్రభువుల వారి సందేశం. దారి బత్తెం కింద వేయి వరహాలు పంపించినారు. ఈ తోలుసంచిలో ఆ ధనం వున్నది.' అంటూ చారులత చేతిలోని సంచిని తీసుకుని అశ్వం జీనుకు వేలాడుతున్న ఒక తోలు సంచిలో వేసాడు. ఖడ్గాన్ని, వరహాల మూటవున్న సంచిని రెండో తోలు సంచిలో ఉంచాడు.

'పదండి. తమను సాగనంపి తిరిగి రావాలసిందిగా ప్రభువుల ఆనతి.' అన్నాడు అశ్వగారక్షకుడు.

'వలదు వలదు.' అంటూ అభ్యంతరం చెప్పిందా యువతి.

'నేను బేలను కాను, పిరికిదాన్ని గాను, ఒంటిగా సాగిపోగలను. మీరంతా వెనుతిరిగి మరలపొండు.' అంటూ రికాబులో పాదం వుంచి చెంగున ఎగిరి అశ్వం మీద కూచుంది.

'క్షమించు తల్లీ. ప్రభువుల ఆనతి మీరజాల, అదో... తూరుపు దిక్కు వెళ్లే సొరంగ మార్గంలోకి రండు. నేను కాగడాలను మండిస్తూ ముందుకు సాగెద.'

అంటూ తూర్పు దిక్కు సొరంగంలోకి పరుగు తీసాడు. తను ఎంత చెప్పినా అతను వినడని ఆమెకు తెలుసు, అతని ప్రభు భక్తి అలాంటిది.

'ఎండకన్నెరుగని సుకుమారివి.. ఈ కష్టాలు ఎలా భరిస్తావమ్మా. దైవం ఇంత నిర్దయుడా..!' దగ్గుత్తికతో చారులత పలికింది.

'తిరిగి ఎప్పటికి చూడగలం? మీ పునఃర్ధర్శన భాగ్యం ఎప్పటికి..?' కన్నీరు తుడుచుకొంటూ అడిగింది చిత్రాంగి. అశ్వంమీది యువతి పేలవంగా నవ్వింది.

'వెళ్లాలి. తప్పదుగాబట్టి వెళ్లటం గాని కోరి ఎవరూ కష్టాలు కొనితెచ్చుకోరు గదా..

పునఃర్ధర్శనం... ఎప్పుడో... ఎప్పటికో ఎవరికెరుక...? కాని త్వరలోనే తిరగి వస్తానన్న నమ్మకంతో వెళ్తున్నాను. మీరు జాగ్రత్త. మీ విధులు జాగ్రత్త, రాజాజ్ఞ శిరోధార్యం, మనం చరిత్ర సృష్టించలేకపోవచ్చు కాని చరిత్రహీనులం కాకూడదు. రాజాజ్ఞ దైవాజ్ఞ. విధి ఏంరాసి పెట్టుంటే అదే జరుగుతుంది. మీరిక అంతఃపురానికి వెళ్లిపోండి.' అంటూ ఆ యువతి అశ్వాన్ని మళ్లించింది.

అప్పటికే చీకటి గుహలా ఉండే తూరుపు సొరంగ మార్గం ఇప్పుడు కాగడాల కాంతిలో ప్రకాశవంతంగా ఉంది. దూరంగా కాగడాలను వెలిగిస్తూ అశ్వరక్షకుడు పరుగుతీస్తున్నాడు. అశ్వాన్ని సొరంగ మార్గంలోకి మళ్లించిందా యువతి. గుర్రపు గిట్టల శబ్ధంతో సొరంగ మార్గాలు మారుమోగుతున్నాయి.

భారమైన హృదయాలతో చారులత, చిత్రాంగి ఇద్దరూ వచ్చిన మార్గాన్నే అంతఃపురానికి వెనుతిరిగారు.

✧ ✧ ✧ ✧ ✧

భద్రగిరిపురం ఎనిమిది యోజనాల నగరం. నగర మధ్యంలో కోట ఉందనుకుంటే నగరం బయటికి సుమారు మూడు యోజనాల దూరం ఆ సొరంగ మార్గాన ప్రయాణం చేయాలి. ఆ మార్గం నగర శివారులలో రాజధాని వచ్చే రహదారికి సమీపంలోని ఒక పురాతనమైన కాళికమ్మవారి ఆలయానికి చేరుస్తుంది. ఆ యువతి అశ్వం మీద సొరంగం చివరకు చేరుకొనే సరికి అర్ధరాత్రి దాటింది సమయం.

కాళికమ్మవారి ఆలయం భద్రగిరిపురం వెళ్లే రహదారికి సమీపంలోనే వున్న పురాతన శిథిలాయం. ఈ ఆలయాన్ని ఏకాలంలో ఎవరు ఎప్పుడు

కట్టించారో ఖచ్చితంగా తెలిసిన వాళ్లెవరూ లేరు. కాని భద్రగిరిపురం ఏర్పడక పూర్వం ఈ ఆలయం ప్రాంతంలో శక్తి స్థలం అనే వూరు ఉండేదట. పుళిందలకన్నా ముందు ఈ ప్రాంతాన్ని పాలించిన శాతవాహన రాజు ఒకరు ఆ వూరి ప్రజల కోరిక మేరకు ఈ కాళికమ్మవారి ఆలయాన్ని అతిసుందరంగా నిర్మించి ఇచ్చాడట. కొంతకాలం ఈ ఆలయం ఎంతో వైభవాన్ని చూసింది, పిమ్మట జరిగిన యుద్ధాల్లో ఆ వూరి జనం శక్తి స్థలాన్ని వదిలి వలసలు వెళ్లిపోయారు. వూరు నిర్మానుష్యం గావటంతో ఆలయాన్ని పట్టించుకునే వారులేక క్రమంగా శిథిలావస్థకు చేరుకుంది.

అయినప్పటికీ ఆ దారిన ప్రయాణించే వారు, ఆలయం గురించి తెలిసినవారు తప్పకుండా లోనకువచ్చి అమ్మవారిని దూపదీప నైవేద్యాలతో పూజించి వెళ్తుంటారు.

ఆలయాన్ని చుట్టి సువిశాలమైన ప్రహరీ వుంది, అడుగుపుట్టే ప్రధాన ద్వారం వద్ద పెద్ద గాలిగోపురం ఉండేది. అది ఏనాడో కూలిపోయి రాళ్లకుప్పగా మారింది. వాటి మధ్యనుంచే ఆవరణలోకి వెళ్లాలి. ప్రహరి గోడ కొంతమేర కూలిపోగా అనేకచోట్ల బీటలు వారి పిచ్చిమొక్కలు మొలిచాయి.

ఆవరణలోని మండపం పాక్షికంగా కూలిపోయింది. ఆలయం ఎదురుగా ధ్వజస్థంభం ఏమైందో ప్రస్తుతం దాని జాడలేదు. లోనకొస్తే గుడిమండపం సువిశాలంగా చెక్కుచెదరకుండా అద్భుతమైన శిల్పకళతో అలాగే వుంది. ఆ మండపాన్ని దాటగానే ఆలయ ప్రవేశద్వారం వస్తుంది. గర్భాలయంపైన కలశాలు లేవు. గోపురం పైభాగం పక్కలకు కూలిపోయింది.

కాని గుడిలోపల మూల విరాట్టయిన శక్తి స్వరూపిని కాళికమ్మవారి నిలువెత్తు నల్లరాతి విగ్రహం మాత్రం చెక్కుచెదరకుండా అలాగే దర్శనమిస్తోంది.

కాలికింద రాక్షసుడి మొండెం, ఓ చేతిలో రాక్షసుని తల, మరో చేతిలో వీరఖడ్గం, ఇక మిగిలిన చేతుల్లో శూలం, గద మొదలయిన ఆయుధాలతో అష్టభుజాలు కలిగి ఉగ్రరూపంతో నాలుక చాపిన ఆ తల్లి రూపాన్ని చూస్తే ఎలాంటి వారికయినా గుండె దటపుట్టి అంతులేని భక్తి ఏర్పడవలసిందే.

ఈ గర్భగుడికి వెనక చివర నుంచి చివరి వరకు పొడవాటి నడవా ఉంది. గుడికి నేరుగా వెనక ఉన్న రెండు గదులు తాళం వేసి ఉంటాయి. అమ్మవారి నగలు, ఆలయ సంపద ఆ గదుల్లో ఉందని ప్రజల నమ్మకం. అమ్మవారికి భయపడి గజదొంగలు కూడా తాళాలు పగలగొట్టి ఆ గదుల్లోకి వెళ్లటానికి సాహసించరు. ఆ వరండా నుండి గర్భాలయంలోకి మరోదారి ఉంది. అది

అందరికీ తెలీదు. వరండా వెంట మరికొన్ని గదులు ధూళి, ధూసరితో నిండి ఉంటాయి.

అప్పట్లో అధికారంలోకి వచ్చిన పుళిందులు ఆలయాన్ని పునరుద్దరించాలని ప్రయత్నించి విఫలమయ్యారు. ప్రస్తుత పాలకుడయిన భద్రసేన మహారాజు కూడా ఆలయాన్ని బాగుచేయాలని ప్రయత్నించి భంగపడ్డాడు. మరమ్మత్తులు ఆరంభించగానే కట్టినగోడలు కట్టినట్టే విరిగిపడేవి, స్తంభాలు కూలిపోయేవి, ఆలయ పునరుద్దరణ అమ్మవారికి ఇష్టంలేదని భావించి గుడిని యథాతథంగా వదిలేసారు.

ఇవి అమ్మవారి గుడికి సంబంధించిన విశేషాలు. అంతేకాదు బాటసారులు ఎంత రాత్రయినా ముందుకు సాగిపోతారు గాని పొరబాటున కూడా ఈ ఆలయం మండపంలో గాని గుడిలోగాని నిద్రచేయరు. గతంలో అలా నిద్రించిన వారు ప్రాణాలు పోగొట్టుకున్నారని ప్రజలు చెప్పుకొంటూ ఉంటారు.

అటువంటి కాళికమ్మవారి గుడికి ఆ రాత్రి అర్ధరాత్రి సమయానికి గజదొంగలు నలుగురు గుర్రాల మీద చేరుకున్నారు. దోపిడీలకు, దొంగతనాలకు వెళ్లేముందు కాళికమ్మవారిని తలుచుకొని వెళ్తారు. తిరుగు ప్రయాణంలో దోచిన సొత్తుతో గుడికి వచ్చి దూపదీప నైవేద్యాలతో అమ్మవారిని పూజించి దండం పెట్టుకుంటారు. తర్వాత అమ్మవారి ముందే దివిటీల కాంతిలో కూచుని దోచిన సొత్తును తిరిగి నలుగురు పంచుకొని ఎవరి వాటా సొత్తు వారు తీసుకుని వెళ్లిపోవటం ఆ దొంగల అలవాటు.

కాబట్టి పని ముగించుకొని తిరిగి వెళ్తూ అమ్మవారి దర్శనార్ధం అంతా గుడికి వచ్చారు.

అర్ధరాత్రి ముందు వరకు ప్రళయకాల ఝంఝా మారుతాన్ని తలపించిన గాలివాన ఇప్పుడు శాంతించింది. గాలి విసురు లేదు. ఆగి ఆగి వానజల్లు పడుతోంది.

శిథిల మండపం వద్ద గుర్రాలు దిగి వాటిని అక్కడే కట్టేసారు. నలుగురు దొంగలూ నిలువునా తడిసి ఉన్నా రెండు తోలు సంచుల్ని తీసుకొని గుడి ముందున్న మండపంలోకి వెళ్లారు. అక్కడ తడి దుస్తులు విప్పి పొడిదుస్తులు ధరించారు. అక్కడి నుంచి నేరుగా గర్భగుడిలోని అమ్మవారి ముందుకెళ్లారు.

ఒకడు అక్కడ నాలుగు పక్కలా వున్న నాలుగు దివిటీలను వెలిగించాడు. ఒకడు అమ్మవారి పాదాల వద్ద దీపం వెలిగించాడు. నిలువెత్తు కాళికమ్మవారిని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Rugveda+1**

* * *